TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

పబ్లిషర్ : హైదరాబాద్  సంపుటి :01  సంచిక : 305  ఆదివారం 13-07-2025  పేజీలు : 06  వేల : 05/-

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

9440555990

# ప్రమాదాలకు కారణమైన వారి లైసెన్సులు రద్దు చేస్తాం

**- వాహనాల వెనుక వైపు రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలి**

**- ఆ మేరకు త్వరలోనే జీవో తీసుకొస్తాం**

**- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్ (మన వెలుగు) జూలై 12 :** పొరపాటుగా ప్రమాదాలు చేస్తే అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్తులో చర్యలు చేపట్టనున్నమని రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వాహనాల వెనకవైపు రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా వేసుకునే విధంగా జీవో తీసుకురానున్నమని ,అలాగే డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు.శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి పొన్నం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని దండంపల్లి వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడపడం, వాహనం ఫిట్నెస్ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఉపయోగపడుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు .మనిషికి జబ్బు చేసినప్పుడు సీటీ స్కాన్ తీసిన విధంగానే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లో సాంకేతిక పరికరాల సహాయంతో సుమారు 15 అంశాలలో వాహనం రోడ్డుపై తిరిగేందుకు పనికి వస్తుందా లేదా అన్నది నిర్ధారిస్తుందని తెలిపారు. రవాణా రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి 8 కోట్ల రూపాయల వ్యయంతో 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు రవాణా శాఖ ద్వారా స్క్రాపింగ్ పాలసీని తీసుకువచ్చామని, ఏటీసీ వల్ల ప్రతి వాహనం వాహన సారథి పరిధిలోకి వచ్చే విధంగా తెలంగాణను వాహన సారథిలో భాగస్వామ్యం చేశామని, ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా ట్రాఫిక్ అవేర్నెస్ క్యాంపుల నిర్వహణ, పాఠశాలల్లో విద్యార్థులకు క్లబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ లను ఆటోమేటిక్ గా నిర్వహించి ఆ టెస్ట్ లో పాస్ అయితేనే డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, పాశ్చాత్య దేశాల మాదిరిగానే తెలంగాణలో సైతం ఎవరైనా నిబంధనలు అతిక్రమించితే జరిమానా విధించడమే కాకుండా, పొరపాటున వాహన ప్రమాదం చేసినట్లయితే అవసరమైతే వారి లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు చేపట్టనున్నామని వెల్లడించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వలన 20 నెలల్లో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని ,నల్గొండ జిల్లాకు 70 ఈ బస్సులు ఇవ్వగా, 10 బస్సులు నార్కెట్ పల్లికి,తక్కినవి ఇతర ప్రాంతాలకు తిప్పనున్నట్లు వెల్లడించారు. నార్కెట్ పల్లికి 80 కొత్త బస్సులు కావాలని, అలాగే నార్కెట్పల్లి కి నూతన డిపో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రవాణా శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ సరిగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రమాదాల నివారణలో భాగంగా నల్గొండజిల్లాలో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం సంతోషమని, జిల్లా యంత్రాంగం తరఫున ఏటీసికి అవసరమైన సహకారం ఇస్తామని తెలిపారు.జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీవాణి మాట్లాడుతూ మాన్యువల్ గా కాకుండా మిషన్ ద్వారా వాహనాలను పరీక్షించే అవకాశం ఏ టి సి ద్వారా ఉందని తెలిపారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషన్ చంద్రశేఖర్, విశ్రాంత ఆర్టీవో మోహన్ రెడ్డి ,ఆర్టిఓ మెంబర్లు రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు తెల్లారే పరార్ అవుతాడు

**- సోనియాగాంధీ గారు.. మీరిచ్చిన గ్యారంటీలను అమలు చేయాలి**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**- షాద్ నగర్ నుంచి సోనియా గాంధీకి పోస్టుకార్డుల ఉద్యమం**

2లో




**హైదరాబాద్ (మన వెలుగు) జూలై 12 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు.. మరునాడే పరార్ అవుతాడు.అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క కూడా మాట మీద నిలబడబోరని అన్నారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ఎమ్మెల్సీ కవిత పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న ఎన్నికల హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వికలాం గులు, వృద్ధులు, మహిళలు సహా ఇతర పింఛన్లు పెంచేలా సోనియాగాంధీ తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా మోసం చేయడమే కాకుండా రెండు సార్లు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు డబ్బులను ఎగవేసిందని మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నామనే పేరు చెప్పి ఉన్న బస్సుల సంఖ్య తగ్గించారని, ఉచిత బస్సు ఇవ్వాల్సిందేనని, అదే సమయంలో బస్సు ల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు.

# ట్రంప్ ప్రజల శత్రువు

**- బ్రెజిల్‌లో పెద్ద ఎత్తున ఆందోళనలు**




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న దారుణమైన టారిఫ్‌లకు వ్యతిరేకంగా బ్రెజిల్‌లో పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. వేలాది మంది నిరసనకారులు వీధుల్లోకి చేరి ఆందోళనలు జరిపారు. డోనాల్డ్ ట్రంప్ ప్రజల శత్రువు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. పలు చోట్ల ఆయన దిష్టిబొమ్మలతో ర్యాలీలు జరిపి దహనం చేశారు. దక్షిణ అమెరికా దేశాల నుంచి వచ్చే దిగుమతులపై 50 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ఇప్పటికే ప్రకటించిన విషయం విదితమే. అమెరికా అధ్యక్షుడి ప్రకటన తర్వాత బ్రెజిల్‌లో ఈ ఆందోళనలు జరిగాయి. పాలిస్టా అవెన్యూలో ఆందోళనకారులు ఆయన దిష్టిబొమ్మతో ఊరేగింపు జరిపారు. ట్రంప్ టారిఫ్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ తర్వాత ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సావో పాలోలో జరుగుతున్న ఆందోళనలో నిరసనకారులు అధిక సంఖ్యలో గుమిగూడారు. ట్రంప్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. ట్రంప్, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారోలోను పోలి ఉన్న ఫేస్ మాస్క్‌లను ధరించి నిరసన వ్యక్తం చేశారు. కాగా సోషల్‌మీడియా మూవ్‌మెంట్స్, యూనియన్లు ఈ ఆందోళనను నిర్వహించాయి. న్యాయమైన ఆర్థిక విధానాలపై డిమాండ్ చేశాయి. ప్రజలను పణంగా పెట్టి, బిలియనీర్లను రక్షించటాన్ని ఖండించాయి. అయితే 2022 ఎన్నికల్లో ఓటమికి సంబంధించిన విషయంలో అభియోగాలు ఎదుర్కొంటున్న బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారో ప్రస్తుతం విచారణను ఎదుర్కొంటున్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ట్రంప్ టారిఫ్ వార్‌కు తెరలేపారు.

# ఐక్యరాజ్య సమితివ్యవస్థపైనే దాడి



మానవహక్కులపై ఐక్యరాజ్య సమితి ప్రత్యేక ప్రతినిధి ఫ్రాన్సెస్కా అల్బనీస్‌పై అమెరికా ఆంక్షలు విధించడాన్ని మానవ హక్కుల గ్రూపులు, ఐక్యరాజ్య సమితి అధికారులు తీవ్రంగా ఖండించారు. ఇలా ఐక్యరాజ్య సమితి నిపుణులను అమెరికా లక్ష్యంగా చేసుకోవడం వల్ల అంతర్జాతీయ జవాబుదారీ యంత్రాంగాలకు ముప్పు ఏర్పడుతుంద ని వారు హెచ్చరించారు. అమెరికా, ఇజ్రాయిల్‌లపై అల్బనీస్ రాజకీయ, ఆర్థిక యుద్ధ ప్రచారం జరుపుతున్నారని ఆరోపిస్తూ బుధవారం అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో ఈ ఆంక్షలను ప్రకటించారు. గాజాలో ఇజ్రాయిల్ సెటిల్‌మెంట్లతో, మిలటరీ ఆపరేషన్లతో 60కిపైగా కంపెనీలు లాభాలార్జిస్తున్నాయని అందులో అమెరికా కేంద్రంగా పనిచేసేఏ లాక్‌హీడ్ మార్టిన్, మైక్రోసాఫ్ట్, కేటర్‌పిల్లర్ తదితరాలు వున్నాయని అల్బనీస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక నివేదికను వెలువరించారు. అది జరిగిన కొద్ది వారాలకే అమెరికా ఆంక్షలు విధించింది. తక్షణమే ఈ మారణకాండపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు విచారణ జరపాలని ఆ నివేదిక పిలుపిచ్చింది. తక్షణమే ఆంక్షలను ఎత్తివేయాలని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హై కమిషనర్ వోల్కర్ టుర్క్ డిమాండ్ చేశారు. ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల మధ్య తీవ్రమైన విభేదాలు, భిన్నాభిప్రాయాలు వున్నప్పటికీ చర్చలు, సంప్రదింపుల ప్రక్రియను అనుసరించాలని ఆయన కోరారు. శిక్షాత్మక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడానికి బదులుగా అర్థవంతమైన చర్చలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఐక్యరాజ్య సమితిలో స్విట్జర్లాండ్ ప్రతినిధి, ప్రస్తుతం మానవ హక్కుల మండలి అధ్యక్షుడైన జుర్గ్‌లాబర్ మాట్లాడుతూ, అల్బనీస్‌పై ఆంక్షలు పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. బెదిరింపులు లేదా ప్రతీకార చర్యలకు దూరంగా వుండాలని సభ్య దేశాలను కోరారు. ఇటువంటి చర్యలు ప్రమాదకరమైన ప్రమాణాలను నెలకొల్పుతాయని ఐక్యరాజ్య సమితి నిపుణులు హెచ్చరించారు. రష్యా మానవ హక్కుల ప్రతినిధి మరియానా కజరొవా మాట్లాడుతూ అమెరికా తీసుకున్న చర్యతో ఇతర దేశాలు కూడా ఇలాగే వ్యవహరించడానికి వెసులుబాటు కల్పించినట్లవు తుందని అన్నారు. మొత్తంగా ఐక్యరాజ్య సమితి వ్యవస్థపైనే దాడి అని వ్యాఖ్యానించారు. మానవ హక్కుల పర్యవేక్షక సంస్థ హెచ్‌ఆర్‌డబ్ల్యు కూడాఇదే రీతిలో ఆందోళనలు వ్యక్తం చేసింది.

# రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు తెల్లారే పరార్ అవుతాడు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క కాకునూరు గ్రామ మహిళలకే ఈ 18 నెలల్లో రూ 5 కోట్లు బాకీ పడ్డారని, మన ఇంటి అడబిడ్డలకు స్కూటీలు ఇప్పించేందుకు అందరూ ఉద్యమించాలని అన్నారు. కళ్యాణ లక్ష్మీ కింద రూ లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ జపం చేసుడు తప్ప రేవంత్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు కేసీఆర్ గారి హయాంలోనే 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేయకుండా పక్కనబెట్టారని ఆరోపించారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులో తట్ట మట్టి తియ్యకుండానే కాంట్రాక్టర్లకు వందల కోట్ల రూపాయలను అడ్వాన్స్ రూపంలో ఇచ్చారని, రూ.2 లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ రెడ్డి ఆ పైసలు ఏం చేశారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఏం చేయకున్నా పర్వాలేదని, కానీ కేసీఆర్ పెట్టిన పథకాలను కొనసాగించాలని కోరారు. ముఖ్యంగా కేసీఆర్ పెట్టిన గురుకులాను దారుణంగా, అన్యాయం గా మార్చేశారని, గురుకులాల్లో బిడ్డలు చనిపోతున్నా ప్రభుత్వానికి పట్టింపులేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు సీమల రమేశ్, రూప్ సింగ్, ఆలకుంట హరి, కొట్టాల యాదగిరి, శివారెడ్డి, ముస్తఫా, బాలాజి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్ట విలువల పట్ల లోతైన నిబద్ధత అవసరం

**- సామాజిక న్యాయంపై బలమైన దృష్టి ఉండాలి వర్ణ వివక్ష, అణచివేతపై పోరాడాలి**
**- నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయం స్నాతకోత్సవంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ హాజరైన ముఖ్యమంత్రి రేవంత్**






**హైదరాబాద్ (మన వెలుగు) జూలై 12 :** నల్సార్ లా యూనివర్సిటీని ప్రత్యేకంగా చూపించేది దాని విద్యా నైపుణ్యం మాత్రమే కాదు, చట్ట విలువల పట్ల దాని లోతైన నిబద్ధత అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణ గవాయ్ వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయంలోని వివిధ పరిశోధనా కేంద్రాల పనిలో, అలాగే సామాజిక న్యాయంపై దాని బలమైన దృష్టిలో ఈ నీతి ఎలా స్పష్టంగా కనిపిస్తుందో ఆయన ప్రత్యేకం గా ప్రస్తావించారు. న్యాయవాద వృత్తి యొక్క విస్తృత పాత్రను ప్రతిబింబిస్తూ, వర్ణవివక్ష మరియు సామాజిక వివక్షత వంటి అణచివేత వ్యవస్థలను సవాలు చేసిన న్యాయవాదుల వారసత్వాన్ని ఆయన స్నాతకులు స్వీకరించాలి అనిఉద్బోధించారు. పరివర్తన సాధనంగా చట్టానికి ఉన్న సామర్థ్యాన్ని గ్రాడ్యుయేట్లకు గుర్తు చేశారు. హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయం 22వ స్నాతకోత్సవం శనివారం శామీర్‌పేటలోని జస్టిస్ సిటీ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జస్టిస్ గవాయ్ ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవ ఉపన్యాసం ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవాయ్ మాట్లాడుతూ... న్యాయ వృత్తి ...వ్యక్తి వాద ఒంటరి స్వభావాన్ని పెంచే ప్రమాదం ఉంది అని గుర్తు చేశారు . యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా నుండి వచ్చిన ఒక అధ్యయనాన్ని ఆధారంగా చేసుకుని, న్యాయ వృత్తిని తసామాజిక రాగం లో ఇచ్చే ఉన్నత స్థానాన్ని ప్రస్తావించారు. భారతదేశంలో కూడా ఇది నిజమేనన్నారు. ఇక్కడ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు ఇతర సంస్థల కంటే ఎక్కువ మెరుగుగా ఉన్నాయి అనీ వాటి నుండి పూర్తి మంచి ప్రయోజనాన్ని ఆశించడం సబబు అన్నారు . కేవలం ఉన్నత నైపుణ్యాల కారణంగాకాక , సృజనాత్మకత నిర్మాణాత్మక వాళ్ళ నే న్యాయవాద వృత్తిలో విజయం సాధ్యం అన్నారు . కొత్త ప్రపంచ మరియు సాంకేతిక పరిణామాలకు ప్రతిస్పందనగా వృత్తి అభివృద్ధి చెందుతున్నప్పటికీ, బలమైన చట్టపరమైన పునాదులపై ఆధారపడి ఉండాలని జస్టిస్ గవాయ్ గ్రాడ్యుయేట్లను కోరారు. నైతిక మరియు సమర్థులైన న్యాయవాదులను రూపొందించడంలో మార్గదర్శకత్వం యొక్క కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు. విదేశీ డిగ్రీలను అభ్యసించే పెరుగుతున్న ధోరణిని ప్రస్తావిస్తూ, సహచరుల ఒత్తిడి కారణంగా మాత్రమే విదేశీ విద్య వైపు పోవద్దు అని హెచ్చరించారు, అంతర్జాతీయ అర్హత స్వయంచాలకంగా శ్రేష్ఠతకు గుర్తు కాదని ఆయన నొక్కి చెప్పారు. ఈ ధోరణి భారతీయ పోస్ట్ గ్రాడ్యుయేట్ న్యాయ విద్యపై విశ్వాసం లేకపోవడాన్ని కూడా ప్రతిబింబిస్తుందని మరియు దేశంలోని ఎల్.ఎల్.ఎమ్. కార్యక్రమాలలో ఎక్కువ పెట్టుబడి పెట్టాలని పిలుపునిచ్చారు. అంతిమంగా, దేశ న్యాయ వ్యవస్థ ప్రయోజనం కోసం భారతదేశంలోని ఉత్తమ న్యాయవాదులను నిలుపుకోవడం మరియు పెంపొందించడం యొక్క అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. స్నేహితులు, కుటుంబం పుస్తకాలు, అభిరుచులు, ఆరోగ్యం మరియు ఊహ అనే ఐదు ముఖ్యమైన విషయాలు ఎల్లప్పుడూ చెక్కుచెదరకుండా ఉంచాలని అన్నారు. అన్ని పరిస్థితులలోనూ వారు కాపలాదారులుగా నిపుణులతో ఉంటారని ఆయన అన్నారు. ఉత్తీర్ణులైన గ్రాడ్యుయేట్లకు భారం వేసే స్టార్‌గా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ తన జీవితాంతం కొనసాగించిన పాండిత్యం మరియు జ్ఞానం పట్ల ప్రేమను ఆయన గుర్తు చేసుకున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి , నల్సార్ ఛాన్సలర్ జస్టిస్ సుజోయ్ పాల్ ఈ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు.

# సాగునీటి ప్రాజెక్టులకై భూసేకరణను వేగవంతం చెయ్యండి

**- పునరావాస పనులను త్వరితగతిన పూర్తి చెయ్యండి**
**- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన**



**హైదరాబాద్ (మన వెలుగు) జూలై 12 :** భూసేకరణ ను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.అదేవిధంగా పునరావాస పనులను త్వరితగతిన పూర్తి చేయలని ఆయన సూచించారు.శనివారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఆయన నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని చట్టపరమైన, పాలనా పరమైన అంశాలను తక్షణమే పరిష్కరించే విదంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఇటు భూసేకరణ అటు పునరావాస పనులలో జాప్యం లేకుండా సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాల వారిగా ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించిన ఆయన నిర్మాణంలో ఎదురౌతున్న ఆటంకాలను అధిగమించెందుకు అధికార యంత్రాంగం పని చేయాలన్నారు. భూసేకరణలో జరుగుతున్న జాప్యంతో అంచనాలపై ప్రభావం చూపుతూ రెట్టింపవుతుందని పేర్కొన్నారు. భూసేకరణలో ఎదురౌతున్న ఆటంకాలను అధిగమించేందుకు భూములు కోల్పయో రైతులతో సహృద్భావ చర్చలు జరపలన్నారు.నష్టపరిహారం, పునరావాసం వంటి అంశాల పై పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం వహించినా ప్రజావ్యతిరేకతతో పాటు న్యాయపరమైన చిక్కులు ఏర్పడతాయని ,అటువంటి సునిశితమైన అంశాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు.అదేవిధంగా ప్రాజెక్టుల నిర్మాణాలను ఆయన ప్రస్తావిస్తూ ఏజెన్సీ లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పనులను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. అదే సమయంలో పాలనా పరమైన అంశాలలో ఎటువంటి పోరాబాట్లకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు.పనులలో అలసత్వం వహిస్తే అంచనాలు పెరుగు తాయన్నారు.పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల పూర్తికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.వర్షాకాలంలో సంభవిస్తున్న నీటి ప్రవహాలతో రాష్ట్రంలోని జలాశయాలలో పెరుగుతున్న నీటి మట్టాలపై ఆయన ఆరా తీశారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు నీటి మట్టాలను గమనించాలని కోరారు. రాష్ట్రంలోనీ ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణాలలో టన్నెల్ నిర్మాణాలు కీలకంగా మరాయని,అటువంటి టన్నెల్ నిర్మాణాలలో అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు గాను తెలంగాణా నీటిపారుదల శాఖలో భారత సైన్యంలో పని చేస్తున్న ఇద్దరు ఇంజినీరింగ్ నిపుణుల ను చేర్చుకోబోతున్నట్లు ఆయన వెల్లడించారు.భారత సేన మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ జనరల్ హార్పల్ సింగ్ నీటిపారుదల శాఖలో గౌరవ సలహాదారుగా,అంతర్జాతీయ స్థాయిలో టన్నెల్ ఇంజినీరింగ్ నిపుణుడిగా ప్రసిద్ది చెందిన కల్నల్ పరిక్షిత్ మెహ్రా లు నీటిపారుదల శాఖల్లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.భారతదేశంలో అత్యంత క్లిష్టమైన రోహ్తాంగ్ ,జోజిలా టన్నెల్ నిర్మాణంలో వీరిద్దరూ కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు. రాజేంద్రనగర్ లోని వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ను మరింత బలోపేతం చెసే విదంగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సాగునీటి నిర్వహణలో శిక్షణతో పాటు పరిశోధన కు కీలక కేంద్రంగా ఉండన్నారు.అటువంటి ఇనిస్టిట్యూట్ కు చెందిన భూమి కబ్జాకు గురైందని తక్షణమే సర్వే జరిపి అక్రమ కబ్జాలను తొలగించాలన్నారు.సకాలంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు ప్రజాధనాన్ని సమర్థవంతంగా సద్వినియోగం చేయడమే ప్రభుత్వ సంకల్పమని వివరించారు.

# కెనడాపై 35 శాతం టారిఫ్‌లు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోమారు సుంకాల దాడిని ప్రారంభించారు. వచ్చే నెలలో కెనడా నుంచి వచ్చే దిగుమతులపై 35 శాతం సుంకం విధిస్తామని, ఇతర పలు వాణిజ్య భాగస్వాములపై 15 శాతం లేదా 20 శాతం టారిఫ్‌లను విధించాలని యోచిస్తున్నామని ట్రంప్ తన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్ సోషల్‌లో ఓ లేఖలో పేర్కొన్నారు. కొత్త రేటు ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుందని కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీకి స్పష్టం చేశారు. దీనిపై కెనడా ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తే ఈ రేటు మరింత పెరుగుతుందని ట్రంప్ హెచ్చరించారు. టారిఫ్‌లపై యూఎస్‌తో చర్చించడం ద్వారా తమ కార్మికులు, వ్యాపారులను కాపాడుకునే ప్రయత్నం చేస్తామని మార్క్ కార్నీ తెలిపారు. ఇప్పటి వరకు కెనడా ఉత్పత్తులపై యుఎస్ 25 శాతం సుంకాలను అమలు చేస్తోంది. దీన్ని మరో 10 శాతం పెంచి 35 శాతానికి చేర్చనుంది. అయితే.. అమెరికా, మెక్సికో, కెనడా ఒప్పందంలో కొన్ని కవర్ చేయబడిన వస్తువులకు మినహాయింపు కొనసాగుతుందని భావిస్తున్నారు. ఇంధనం, ఎరువులపై 10 శాతం సుంకాలను యధాతథంగా కొనసాగించనుందని భావిస్తున్నారు. అయితే ఈ విషయాలపై ట్రంప్ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ఒక అడ్మినిస్ట్రేషన్ అధికారి తెలిపారు. కెనడా నుంచి వస్తోన్న ఫెంటానిల్‌పై ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. అధిక దిగుమతుల వల్ల అమెరికా వాణిజ్య లోటు పెరుగుతుందని.. ఇది తమ ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రతకు ముప్పుగా ఉందని పేర్కొన్నారు. 2024లో యూఎస్ సెన్సస్ బ్యూరో డేటా ప్రకారం.. కెనడా నుంచి 413 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను అమెరికాకు దిగుమతి చేసుకుంది. అమెరికా నుంచి కెనడా 349 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది.కెనడా ఫెంటానిల్ సరఫరాను ఆపివేస్తే తాము ఈ లేఖను సర్దుబాటు చేసే యోచన ఉందని ట్రంప్ పేర్కొన్నారు. "కెనడా ఉత్తర అమెరికాలో ఫెంటానిల్ బెడదను ఆపడానికి కీలకమైన పురోగతి సాధించింది. రెండు దేశాలలోని ప్రజలను రక్షించడానికి, సమాజాలను కాపాడడానికి యునైటెడ్ స్టేట్స్‌తో కలిసి పనిచేయడానికి మేము కట్టుబడి ఉన్నాము," అని కార్నీ మంగళవారం రాత్రి తన ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

# భారీగా పెరిగిన నిత్యావసర ధరలు

## ఆహార పదార్థాలు కొనేందుకు బంగారం అమ్మేశాడు!

ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులతో గాజాలో పరిస్థితి దారుణంగా తయారైంది. ఆహారం, ఇంధనం, ఔషధాల కొరత తీవ్రంగా ఉందని, ధరలు కూడా భారీగా పెరిగాయని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. యుద్ధం కారణంగా అక్కడి బ్యాంకులు, ఏటీఎంలు కూడా పని చేయడం లేదు. దీంతో నిత్యావసర వస్తువుల కోసం అక్కడి ప్రజలు అధిక కమీషన్ తీసుకునే దళారులను ఆశ్రయించవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. బంగారాన్ని కూడా విక్రయించి నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసిన వారు కూడా ఉన్నారు. గాజా వాసులు చాలా లావాదేవీలకు ఇజ్రాయెల్ కరెన్సీ షెకెల్‌ను వినియోగిస్తారు. కానీ టెల్ అవివ్ దీనిని నిలిపివేయడంతో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. గాజాలోని సంపన్న వర్గాలు బ్యాంకుల నుండి తమ డబ్బును విడిపించుకొని దేశం వదిలి వెళ్లిపోయారు. ప్రస్తుత ఆర్థిక క్లిష్ట పరిస్థితుల్లో మధ్యవర్తులు షెకెల్స్‌ను డాలర్లలోకి మార్చేందుకు 40 శాతం కమీషన్ తీసుకుంటున్నారు. కూరగాయలు, ఆహారం, నీరు, ఔషధాలు.. ఇలా ఏం కొనుగోలు చేయాలన్నా నగదు లేక, ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని షాహిద్ అజ్జార్ అనే మెడికల్ షాపు యజమాని వాపోయారు. ఆహార పదార్థాల కొనుగోలు కోసం తన వద్ద ఉన్న బంగారాన్ని కూడా విక్రయించానని చెప్పాడు. గతంలో రెండు రోజులకు నాలుగు డాలర్లు ఖర్చు అయ్యేదని, ఇప్పుడు అది 12 డాలర్లకు పెరిగిందని మరో స్థానికుడు వాపోయాడు. యుద్ధానికి ముందు కిలో 2 డాలర్లుగా ఉన్న చక్కెర ధర ఇప్పుడు 80 నుండి 100 డాలర్లకు పెరిగిందని చెప్పాడు. పెట్రోల్ లీటర్ ధర 25 డాలర్లుగా ఉందని వాపోయాడు

# ఇరాన్‌కి వెళ్లొద్దు..

## అమెరికన్లకు ట్రంప్ హెచ్చరిక

ఇరాన్‌కి వెళ్లొద్దని అమెరికన్లను అమెరికా హెచ్చరిస్తోంది. ఇరాన్‌కి వెళితే.. కలిగే ప్రమాదాల గురించి అమెరికన్లకు, ఇరానియన్ అమెరికన్లను హెచ్చరిస్తూ కొత్తగా అవగాహనా ప్రచారాన్ని యుస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ చేపట్టింది. తాజాగా అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ బ్రూస్ అమెరికన్లను, ముఖ్యంగా ఇరానియన్ వారసత్వం ఉన్నవారిని ఇరాన్‌కు వెళ్లవద్దని కోరారు. గురువారం (జూలై 10) ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'ఇరాన్‌కు ప్రయాణించడం వల్ల కలిగే తీవ్రమైన ప్రమాదాల గురించి అమెరికన్లను, ముఖ్యంగా ఇరానియన్ అమెరికన్లను హెచ్చరిస్తూ..యుఎస్ స్టేట్ విభాగం కొత్త అవగాహన ప్రచారాన్ని చేపట్టింది. ఇరాన్ ద్వంద్వ జాతీయతను గుర్తించదు. నిర్బంధించబడిన యుఎస్ పౌరులకు కాన్సులర్ సేవలను నిరాకరిస్తుంది. బాంబు దాడి ఆగిపోయినప్పటికీ ఇరాన్‌కి వెళ్లడం అంత సురక్షితం కాదు. ఇరాన్‌కు ప్రయాణించకుండా అమెరికన్లను హెచ్చరించడానికి మేము ఒక కొత్త వెబ్‌సైట్‌ను ప్రారంభించాము. ఈ వెబ్‌సైట్‌లో శోధన చేస్తే.. మీకు సులభంగా అర్థమౌతుంది. ఇరాన్‌కి ప్రయాణించవద్దనే సందేశం స్పష్టంగా ఉంది. మీకు బహుళ భాషలలో సమాచారం అందుబాటులో ఉంది. మీరు అన్ని భాషలలో చెప్పగలరు. ప్రయాణ సలహాదారులకు కూడా ఇది అనుబంధంగా ఉంటుంది.' అని ఆమె అన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
TEL:T/TG/2024/0814



# నూతన అధ్యక్షులను అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 12 :** ఇందూర్ నగర ఆర్యవైశ్య పట్టణ సంఘం నూతన అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా అనుబంధ సంఘాల నూతన అధ్యక్షులతో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ఈ గెలుపుతో మీ బాధ్యతను మరింత పెంచిందని వారికి సూచించారు. గెలువడమే కాకుండా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి సంఘ అభివృద్ధికి పాటు,ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి కృషి చేసి సమాజ సేవకు తోడ్పడాలని సూచించారు.అనంతరం ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యర్థులు ఎన్ని ప్రలోభాలు పెట్టిన, ఎన్ని కుట్రలు చేసిన చివరికి ధర్మమే గెలిసిందన్నారు.ఈ గెలుపు తన ఒక్కరిది కాదని తన గెలుపులో కీలకంగా వ్యవహరించిన సంఘం పెద్దలు మరియు తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరి విజయంగా పేర్కొన్నారు వారందరికీ పేరు, పేరున కృతజ్ఞతలు తెలిపారు.తన పైన నమ్మకంతో భారీ విజయాన్ని కట్టబెట్టిన ఆర్యవైశ్యుల నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా సంఘ అభివృద్ధికి మరియు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కృషి చేస్తాని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఇంగు శివప్రసాద్, పాల్ధి రవికుమార్, ఇల్లందుల సుధాకర్, లిఖిత్, వివేకానంద, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# మాణిక్ భవన్ పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 12 :** ఇందూర్ నగర మాణిక్ భవన్ పాఠశాల పదోవతరగతి (1972 - 73 ) పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు మాణిక్ భవన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా,పూర్వ విద్యార్థిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.అనంతరం తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులు సుబ్బారావు,కృష్ణారావు,సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించి చిన్ననాటి మిత్రులను ఒక్కదగ్గరికి చేర్చిన ఆర్గనైజషన్ కమిటీని ముందుగా అభినందించారు.గోల్డెన్ జూబ్లీలో మిత్రులందరి కలయిక చూసి తన బాల్యపు రోజులను గుర్తు చేసుకున్నారు.50 సంవత్సరాల నాటి విద్యారంభం నుండి నేటివరకు వరకు సాగిన తమ స్నేహం ఒక విలువైన ఆస్తిగా భావిస్తున్నాట్లు తెలియజేసారు.తాము నేడు వివిధ రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే మాణిక్ భవన్ పాఠశాల అనే జ్ఞాన మందిరం, గురువులే కారణం అన్నారు.మాణిక్ భవన్ పాఠశాల తన విజయపథానికి తొలి అడుగు అని అన్నారు ప్రతి వ్యక్తి జీవితంలో ఉన్నత శిఖరాలన అధిరోహించాలంటే, బలమైన పునాది అవసరమని. అలాంటి పునాది తనకు మాణిక్ భవన్ పాఠశాల అని పేర్కొన్నారు.పాఠశాలలో నేర్చుకున్న విద్య, విలువలు, క్రమశిక్షణ,ఇవన్నీ తన జీవితాన్ని తీర్చిదిద్దిన మూలస్తంభాలుగా నిలిచాయన్నారు.నేడు తను ఒక విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదగగలగడం, అలాగే నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడిగా ప్రజల సేవలో ఉండగలగడం,తన గురువుల ఆశీర్వాదం, పాఠశాల ఇచ్చిన మార్గదర్శకత వల్లే సాధ్యమైంది తను గర్వాంగా తెలియజేసారు.సమాజ అభివృధిలో తోడ్పాటు :తమ జీవితంలో ఎన్నో కష్ట సుఖాలను చూసాం అని ఆనాటి ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన నుండి ఈనాటి మోడీ సంక్షేమ పాలన వరకు అన్నీ చూస్తూ వస్తున్నాం అన్నారు.

# దేవాలయాలకు పాలక మండలి ఛైర్మన్ నియామకం



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 12 :** నిజామాబాద్ నగరంలోని ప్రముఖ దేవాలయాల పాలక మండలి నియమిస్తూ దేవాదాయ ధర్మదాయ ఉత్తర్వలు జారీ చేసింది,నగరంలోని జెండాగల్లిలో గల జెండా బాలాజీ ఆలయ కమిటీ చైర్మన్ గా లవంగ ప్రమోద్ను నియమించారు. ధర్మకర్తలుగా పోలకొండ నర్సింగ్ రావు,సిరిపురం కిరణ్ కుమార్, వేముల దేవిదాస్, మంత లక్ష్మన్, పవార్ విజయ, కోర్వరాజ్ కుమార్ను ఎంపిక చేశారు.

# సోనియాగాంధీ మీరిచ్చిన గ్యారంటీలను అమలు చేయాలి

**- రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు... తెల్లారే పరార్ అవుతాడు**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 12 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు.. మరునాడే పరార్ అవుతాడు.అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క కూడా మాట మీద నిలబడబోరని అన్నారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ఎమ్మెల్సీ కవిత పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న ఎన్నికల హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగులు, వృద్ధులు, మహిళలు సహా ఇతర పింఛన్లు పెంచేలా సోనియాగాంధీ తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా మోసం చేయడమే కాకుండా రెండు సార్లు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు డబ్బులను ఎగవేసిందని మండిపడ్డారు.మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నామనే పేరు చెప్పి ఉన్న బస్సుల సంఖ్య తగ్గించారని, ఉచిత బస్సు ఇవ్వాల్సిందేనని, అదే సమయంలో బస్సు ల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క కాకునూరు గ్రామ మహిళలకే ఈ 18 నెలల్లో రూ 5 కోట్లు బాకీ పడ్డారని, మన ఇంటి ఆడబిడ్డలకు స్కూటీలు ఇప్పించేందుకు అందరూ ఉద్యమించాలని అన్నారు. కళ్యాణ లక్ష్మీ కింద రూ లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ జపం చేసుడు తప్ప రేవంత్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు కేసీఆర్ గారి హయాంలోనే 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేయకుండా పక్కనబెట్టారని ఆరోపించారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులో తట్ట మట్టి తియ్యకుండానే కాంట్రాక్టర్లకు వందల కోట్ల రూపాయలను అడ్వాన్స్ రూపంలో ఇచ్చారని, రూ.2 లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ రెడ్డి ఆ పైసలు ఏం చేశారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఏం చేయకున్నా పర్వాలేదని, కానీ కేసీఆర్ పెట్టిన పథకాలను కొనసాగించాలని కోరారు. ముఖ్యంగా కేసీఆర్ పెట్టిన గురుకులాను దారుణంగా, అన్యాయం గా మార్చేశారని, గురుకులాల్లో బిడ్డలు చనిపోతున్నా ప్రభుత్వానికి పట్టింపులేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు సీమల రమేశ్, రూప్ సింగ్, ఆలకుంట హరి, కొట్టాల యాదగిరి, శివారెడ్డి, ముస్తఫా, బాలాజి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ పూర్తిస్థాయిలో అమలు చేసినప్పుడు మాకు న్యాయం జరుగుతుంది

**- ఉమ్మడి జిల్లాల బిసి విద్యార్థి సంఘంఅధ్యక్షుడు నవాతే ప్రతాప్**




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 12 :** జాతీయ బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవతే ప్రతాప్ ఆధ్వర్యంలో శనివారంనాడు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నవతె ప్రతాప్ మాట్లాడుతూ సుదీర్ఘంగా గత 40 సంవత్సరాల నుండి బీసీ జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు మేమెంతో మాకంత అనే నినాదంతో అత్యధిక జనాభా ఉన్నటువంటి మాకు అన్ని రంగాల్లో వెనుకబడినటువంటి బీసీలకు అన్యాయం జరుగుతుందని బీసీల ఐక్యమత్య పోరాటాల వల్ల అత్యధిక పన్నులు కట్టేది మేము టాక్సు కట్టేది మేము ఓట్లు మావి సీట్లు మీద అని అనేక ఉద్యమాల పోరాట ఫలితమే నేడు స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం సంతోషకరమైన విషయం అయినప్పటికీ ఇ యొక్క అవకాశాన్ని బీసీ లందరూ సద్వినియోగం చేసుకొని రాబోయే ఎన్నికల్లో కార్పొరేట్ మరియు సర్పంచ్ ఎంపీటీసీ,జెడ్పీటీసీ బీసీ లందరూ ఐక్యమత్యంతో బీసీలను గెలిపించుకున్నప్పుడే బీసీలు రాజ్యాధికారం సాధించినప్పుడే ప్రతి బీసీ బిడ్డలకు న్యాయం జరుగుతుంది కావున కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ ని పూర్తిస్థాయిలో అమలు చేసినప్పుడే మాకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నవతే ప్రతాప్ జిల్లా నాయకులు బెంకేవాడ విట్టల్, గణేష్ యాదవ్,అమందు అఖిల్, గంగోనె రమేష్, జనార్దన్, శేఖర్,శ్రీను,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట నియోజకవర్గంలో దవాఖానలు అభివృద్ధికి సహకరించండి

**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి వినతి పత్రం**

**- మహబూబాబాద్ శాసన సభ్యులు డా"భూక్యా మురళి నాయక్**



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 12 :** మహబూబాబాద్ నియోజక వర్గంలో పేదలకు ప్రభుత్వ దవాఖానలో నాణ్యమైన వైద్యం అందాలని వారికి మారుమూల పట్టణానికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు అని పేద ప్రజల సౌకర్యర్థం నెల్లికుదురు మండల కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ను 30 పడకల దవాఖానగా అప్ గ్రేడ్ చేయాలని ,మరియు గూడూరు మండల కేంద్రంలో 30 పడకల దవాఖానను 50 పడకల దవాఖాన గా తీర్చిదిద్ది పేదలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు వినతి పత్రం అందజేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా "భూక్య మురళీ నాయక్.. దానికి సానుకూలంగా స్పందించినా మంత్రి గారు వీలైనంత త్వరగా చేస్తామని హామీ ఇచ్చారనీ తెలిపారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**పినపాక (మన వెలుగు) జులై 12 :** అశ్వాపురం: మండలంలోని మొండికుంట గ్రామపంచాయతీ చింతకుంట కాలనీ సమీపంలో ఈరోజు మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాల్వంచ రూరల్ మండలం పాండురంగపురం కు చెందిన గంగిరెడ్డి వెంకటరెడ్డి మరణించడం జరిగినది. మణుగూరు నుంచి కారులో డ్రైవింగ్ చేస్తూ చింతకుంట కాలనీ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టాడు. చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు ఘటన స్థలం వద్దకు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సిఐ అశోక్ రెడ్డి.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 12 :** నిజామాబాద్ నియోజవర్గం ధర్పల్లి మండల కేంద్రంలో శనివారం రోజు ఇందిరమ్మ ఇళ్ళను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు నాణ్యత తో కట్టుతున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని ప్రతి ఒక్కరు కూడా అర్హత ఉన్నవారికి ఇల్లు వస్తాయని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో మాట్లాడుతూ ఎవరైనా డబ్బులు అడిగారా.. అడిగితే నాకు వెంటనే ఫోన్ చేయండి అని అన్నారు. లబ్ధిదారులు స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మాకు సొంత ఇల్లు కల నెరవేరుతుందని అన్నారు.ఎవరు డబ్బులు అడగలేదు అని, ఈ ప్రభుత్వంలో చాలా సంక్షేమ పథకాలు ఇవ్వడంతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే భూపతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట ధర్పల్లి మండల అధ్యక్షులు చిన్న బాలరాజ్, మాజీ సర్పంచ్ మిట్టపల్లి గంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు ఆనందకరం



**మెట్ పల్లి (మన వెలుగు) జులై 12 :** రాహుల్ గాంధీ జోడు యాత్రలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తామని మాట ఇచ్చినాడు ఆ సందర్భంగా నిన్నటి రోజున జరిగిన క్యాబినెట్ మీటింగ్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆమోదం తెలపడం బీసీ విద్యార్థి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి నరేంద్ర మాట్లాడుతూ...ధన్యవాదములు స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపరిస్తే బీసీలు రాజకీయపరంగా బలపడతారు కావున దీన్ని త్వరలోనే అమలుపరచాలి కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో పుప్పాల రవి విక్రమ్ రమేష్ తదితరు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 12 :** నిజామాబాద్ నియోజకవర్గంలోని ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దామ నడిపి గంగారం గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంలో శనివారం రోజు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పరామర్శించడం జరిగింది. ఆయన కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని అన్నారు.అలాగే అదే గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ నోముల మోహన్ రెడ్డి అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నల్లవెల్లి గ్రామానికి చెందిన బొల్లారం గంగారం అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పరామర్శించారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు ఉంటానని ఆయన అన్నారు. ఆయన వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, రూరల్ నియోజకవర్గం యూత్ నాయకులు నరేష్,రూరల్ నియోజవర్గం యూత్ అధ్యక్షులు తూంపల్లి మహేందర్, ఇందల్వాయి మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, నల్లవెల్లి సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,నల్లవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షనీయం

**- కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందన్న కూన గోవర్ధన్**
**- దశాబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్లను పరిష్కరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్ణయాలు**



**మెట్ పల్లి (మన వెలుగు) జులై 12 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షనీయమని, కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. శనివారం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు గారి ఆదేశాల మేరకు బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ మిఠాయిలు తినిపించుకుని సంబురాలు చేశారు. సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల కోసం బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ఎన్నికల ప్రణాళికలో కామారెడ్డి డిక్లరేషన్ లో బలహీన వర్గాలకు 42% శాతం రిజర్వేషన్ తెర మీదకు తీసుకోవచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగన చేపట్టి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి అందె మారుతీ,కల్లెడ గంగాధర్,తోగిటి నాగరాజు,ఇప్పపల్లి గణేష్,మొగిలి రాజేందర్,బైండ్ల శ్రీకాంత్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘ నాయకులు ఉన్నారు.

## కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు హత్యా బెదిరింపులు



లోక్ జనశక్తి అధినేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు హత్యా బెదిరింపులు వచ్చాయి. చిరాగ్‌ను చంపేస్తామంటూ %ె% సోషల్ మీడియా వేదికగా దుండగులు పోస్టులు పెట్టారు. ఈ విషయాన్ని ఎల్‌జెపి ప్రతినిధి రాజేష్ భట్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'టైగర్ మెరాజ్ ఇడిసి' అనే పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో హత్య బెదిరింపు పోస్టులు పెట్టారని రాజేష్ తెలిపారు. చిరాగ్‌కు పెరుగుతున్న ప్రజాదరణ కారణంగానే ఈ బెదిరింపులు వచ్చాయన్నారు. ఈ బెదిరింపులపై పట్నాలోని సైబర్ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశామని, సంబంధిత వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామని రాజేష్ భట్ తెలిపారు. బెదిరింపు వెనక తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో అభ్యర్థించినట్లు తెలిపారు. అయితే, ఆ ఇన్‌స్టా అకౌంట్ ఫేక్ అని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. కాగా.. ఈ ఏడాది చివర్లో బీహార్‌లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని ఇటీవల చిరాగ్ ప్రకటించారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టడానికి కారణమైన బీహార్ ప్రజల కోసం పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే హత్యా బెదిరింపులచ్చాయి.

## మయన్మార్‌లోని బౌద్ధ ఆరామంపై వైమానిక దాడి

మయన్మార్‌లోని సెంట్రల్ సాగైంగ్ ప్రాంతంలోని బౌద్ధ ఆరామంపై జరిగిన వైమానిక దాడిలో ఆ ప్రాంగణంలో ఆశ్రమం పొందుతున్న కనీసం 23 మంది మరణించారని ప్రత్యేకవర్గాలు శుక్రవారం తెలిపాయి. దేశంలోని రెండో అతిపెద్ద నగరమైన మండలేకు వాయువ్యంలో 35 కిమీ. దూరంలో ఉన్న ఆశ్రమంలో జరిగిన సంఘటనపై మయన్మార్ సైన్యం ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. గతంలో, సైన్యం లక్ష్యాలపైనే దాడిచేస్తామని, ప్రతిఘటన దళాలను ఉగ్రవాదులని పేర్కొంది. ఫిబ్రవరి 2021లో ఎన్నికైన ఆంగ్‌సాన్ సూకీ ప్రభుత్వం నుండి సైన్యం అధికారాన్ని స్వాధీనం చేసుకున్నప్పటి నుండి మయన్మార్ అల్లకల్లోలంగా ఉంది. ఇది అంతర్యుద్ధానికి దారితీసింది. శాంతియుత ప్రదర్శనలను బలప్రయోగం ద్వారా అణచివేసిన తర్వాత సైనిక పాలనను వ్యతిరేకించే వారు ఆయుధాలు చేపట్టారు. మయన్మార్ దేశంలో ఇప్పుడు చాలా ప్రాంతాల్లో ఘర్షణ వాతావరణం ఉంది.

# శంకుస్థాపన చేసి ఏడు నెలలు గడిచినా సిసి రోడ్డు వేయరా..?

**- కాకతీయ కాలనీ పేజ్ టు వాసుల ఆవేదన**
**- ఫోన్ చేస్తే డిఈ ఫోన్ ఎత్తడు**
**- ఏఈ కి ఫోన్ చేస్తే నాకేం తెలవదు అంటాడు**
**- ఇది డిఈ, ఏఈ ల నిర్లక్ష్య వైఖరి**




**హైదరాబాద్ సిటీ బ్యూరో (మన వెలుగు) జులై 12 :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ లో ఉన్నటువంటి కాకతీయ కాలనీ పేస్ టు లో జనవరి 22న మాజీ స్థానిక కార్పొరేటర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్ తో కలిసి మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ హంగు అర్భాటాలతో కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. శంకుస్థాపన చేసిన నెల రెండు నెలల్లో సీసీ రోడ్డు వస్తుందనడంతో కాలనీ వాసుల ముఖాలు సంతోషాలతో విరిజిల్లాయి. కానీ దాదాపు ఏడు నెలలు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు సిసి రోడ్డు వేయకపోవడంతో సంబంధిత అధికారులపై కాలనీవాసులు మండిపడుతున్నారు. కాలనీవాసుల సౌకర్యార్థం త్వరగా సిసి రోడ్లు వేయాల్సింది పోయి కనీసం ఇప్పటివరకు టెండర్ ఓపెన్ చేయకపోవడంపై అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. డిఈ కి ఫోన్ చేస్తే ఆయన ఫోన్ ఎత్తడు, ఏఈ కి ఫోన్ చేస్తే నాకు ఏమీ తెలవదు అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇస్తాడు. ఈ గుంతల మట్టిరోడ్లతో మేము నానా ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా మీరు బాధ్యత కలిగిన అధికారులు అయితే వెంటనే మా కాలనీకి సిసి రోడ్డు త్వరగా వేయాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని కాలనీవాసులు హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**- దమ్మాన పేట్ లో పెద్దమ్మ ఆలయం ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే**
**- బీజేపీ,బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరిక**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 12 :** పేదల సొంతయింటి కల కాంగ్రేస్ హయాంలో నెరవేరుతుందని రూరల్ ఎమ్మెల్యే డా, భూపతి రెడ్డి అన్నారు. శనివారం అయన మండలకేంద్రములోని పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల వద్దకు నేరుగా కట్టడాలను నేరుగా ఇంటింటి వెళ్లి పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడారు. అనంతరం మండలకేంద్రముతో పాటు, దమ్మన్నపేట, గోవింద్ పల్లి, దుబ్బాక గ్రామాలనుండి, సుమారు 50 మంది బీజేపీ, బిరఎస్ పార్టీల కుంచెందిన పలువురు కార్యకర్తలు, మండల స్థాయి నాయకులు కాంగ్రేస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ నవభారత నిర్మాణానికి పునాదులు వేసిన పార్టీ 120 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రేస్ పార్టీ అని అన్నారు. దేశం కొరకు ప్రాణాలు అర్పించిన పార్టీ కాంగ్రేస్ పార్టీ అని అన్నారు. బీజేపీ పార్టీ ఆర్ఎస్ఎస్ కన్నుసన్నల్లో ప్రజలకు ఒకరిపై ఒకరిని విద్వేష పూరితంగా, మతాలను విడదీసి పాలించే పార్టీ బీజేపీ అని అన్నారు. కాంగ్రేస్ పార్టీ అనేది అన్ని మాటలకూ అన్ని వర్గాలకు సమానంగా ప్రజాస్వామ్యబద్దంగా చేస్తుందని అన్నారు. అందరి అభివృద్ధి, దేశ అభివృద్దే కాంగ్రేస్ ధ్యేయం, రాజ్యాంగ బద్దంగా ప్రజలకు సమాన హక్కులను కలిపిస్తుందని అన్నారు. బీజేపీ మత కల్లోలలు సృష్టిస్తూ, హిందూ ముస్లిం అంటూ దేశభవృద్ధికి గొడ్డలి పెట్టుగా ఉండని, తెలంగాణ రాష్ట్రము ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణకు మంచి చేస్తాడని కేసీఆర్ చేతుల్లో పెట్టితే, అసలుకే ఎసరు పెట్టి 8 వేల కోట్ల అప్పుచేసి ఫామ్ హౌస్ లో కూర్చున్నాడని ఇద్దేవాచేశారు. దింతో ప్రతి తెలంగాణ వ్యక్తిపై 2 లక్షల అప్పు చేసి కూర్చున్నాడు కేసీఆర్ అని అన్నారు. 18 నెలల కాంగ్రేస్ పాలనలో తెలంగాణ అనేక అభివృద్ధి చెందిందని, రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి పాలనలో దేశానికే మోడల్ కాబోతుందని అన్నారు. నాడు గుజరత్ మోడల్ అనే ప్రజలు, నేడు తెలంగాణ అభివృద్ధిని చూసి దేశంలో అన్ని రాష్ట్రాలు తెలంగాణ మోడల్ ప్రశాంశీస్తుందని అన్నారు. ఎక్కడలేని విధంగా రేవంత్ పాలన, పేద ప్రజలకు ఉండడానికి ఇల్లు,తినడానికి సన్నబియ్యం, విద్యార్థులకు గురుకులాలు ఏర్పాటు ఏర్పాటుతో పేద ప్రజల పిల్లలు ఉన్నంతంగా ఎదిగేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. 10 సంవత్సరుగా రాష్ట్ర ప్రజలకు రేషన్ కార్డు ఇవ్వని కేసీఆర్ కాంగ్రేస్ పార్టీపై విమర్శలు చేయడం హాస్యాస్పందం అని అన్నారు. కేవలం రూరల్ నియోజకవర్గం లో 5300 ఇండ్లు మంజూరైతే అందులో 3 వేల ఇండ్లు దర్పల్లి మండలానికి అందించడం జరిగిందని అన్నారు. కోట్ల రూపాయలతో ప్రతి గ్రామ గ్రామన రోడ్లు, మంచినీటి సౌకర్యం, పాఠశాలల్లో విద్యార్థుల శాంతం గతం కంటే ఏంటి మేలు జరుగుతుందని అన్నారు.

**పెద్దమ్మ ఆలయంను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి :-** దమ్మన్నపేట గ్రామములోని ముదిరాజ్ కులస్థులు 60 లక్షలతో ఇండోమెంట్ నిధులతో నిర్మించిన పెద్దమ్మ ఆలయం ప్రారంభించారు. గ్రామస్థులతో మాట్లాడారు. ముదిరాజ్ కులస్థులు ఆలయానికి అదనంగా నిధులు కావాలని కోరగా, ఆలయానికి సిసి రోడ్డు అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమములో అయన వెంట మునిపల్లి సాయి రెడ్డి, మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, తహసీల్దార్ శాంత, ఇంచార్జి ఎంపిడిఓ రాజేష్, నాయకులు మనోహర్ రెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, సుభాష్, సొసైటీ చెర్మన్లు మల్లికార్జున్, జనార్దన్ రెడ్డి, భగవంత్ రెడ్డి, జాన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, పుప్పాల సుభాష్, చెలిమేల నర్సయ్య, అబ్దుల్ హమీద్, చెలిమేల శ్రీనివాస్, మహేందర్, లోక్కిడి రాములు, సాయిలు, అయ్యాగ్రామాల ఆయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఆ సమయంలో భార్య ఫోన్ చేసినా లిఫ్ట్ చేయను



కేవలం మాటలతోనే కాకుండా, బుమ్రా తన బౌలింగ్‌తోనూ అదరగొట్టాడు. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగులిచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టాడు. దీంతో లార్డ్స్ గౌరవ సూచిక బోర్డుపై తన పేరును లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించిన 14వ భారత బౌలర్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన వల్లే ఇంగ్లాండ్‌ను 387 పరుగులకు కట్టడి చేయగలిగారు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో తన అద్భుతమైన బౌలింగ్‌తో ఐదు వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీసిన భారత పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా, మైదానం బయట కూడా తన చమత్కారంతో వార్తల్లో నిలిచాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అతను చేసిన ఒక సరదా వ్యాఖ్య ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టు రెండో రోజు ఆట ముగిసిన తర్వాత జస్ప్రీత్ బుమ్రా మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. విలేకరులు అడుగుతున్న ప్రశ్నలకు సీరియస్‌గా సమాధానాలు ఇస్తున్న సమయంలో, అక్కడే ఉన్న ఒక విలేకరి ఫోన్ రింగ్ అవ్వడం మొదలైంది. దీంతో ఒక్కసారిగా అందరి దృష్టి అటువైపు మళ్లింది. ఆ సమయంలో బుమ్రా ఏమాత్రం తడుముకోకుండా, "ఎవరి భార్యో కాల్ చేస్తోంది. నేను మాత్రం ఫోన్ తీయను" అని నవ్వుతూ చమత్కరించాడు. అతని ఆకస్మిక స్పందనకు, చమత్కారానికి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఉన్నవారంతా ఒక్కసారిగా నవ్వేశారు. ఈ సరదా సన్నివేశానికి సంబంధించిన వీడియో క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లు బుమ్రా సమయస్ఫూర్తిని, హాస్య చతురతను ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు. కేవలం మాటలతోనే కాకుండా, బుమ్రా తన బౌలింగ్‌తోనూ అదరగొట్టాడు. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగులిచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టాడు. దీంతో లార్డ్స్ గౌరవ సూచిక బోర్డుపై తన పేరును లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించిన 14వ భారత బౌలర్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన వల్లే ఇంగ్లాండ్‌ను 387 పరుగులకు కట్టడి చేయగలిగారు. ఒకవైపు తన పదునైన బంతులతో ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తూనే, మరోవైపు ఇలాంటి సరదా సంఘటనలతో అభిమానులను అలరించడం బుమ్రాకే చెల్లింది. ఈ సంఘటనతో "సీరియస్ బౌలర్" వెనుక ఒక "సరదా మనిషి" కూడా ఉన్నాడని మరోసారి నిరూపితమైంది.

# ఇంగ్లాండ్‌లో గంభీర్ షాకింగ్ డెసిషన్..




భారత్, ఇంగ్లాండ్ మధ్య సిరీస్‌లో చివరి టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఓవల్ మైదానంలో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో ఈ ముగ్గురు ఆటగాళ్ళు ఓవల్ మ్యాచ్‌లో ప్రదర్శన ఇవ్వకపోతే, వారు మళ్లీ టీం ఇండియా టెస్ట్ జెర్సీని పొందడం కష్టమనిపిస్తుంది. భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. సిరీస్‌లోని మూడవ టెస్ట్ మ్యాచ్ లార్డ్స్ మైదానంలో జరుగుతోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ జట్టులోని సీనియర్ ఆటగాళ్లకు జట్టులో స్థానం కల్పించాడు. కానీ, ఈ ఆటగాళ్లు తమ ప్రదర్శనతో ఎంతో నిరాశపరిచారు. టీమిండియా, ఇంగ్లాండ్ మధ్య సిరీస్‌లో చివరి టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఓవల్ మైదానంలో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో ఈ ముగ్గురు ఆటగాళ్ళు ఓవల్ మ్యాచ్‌లో ప్రదర్శన ఇవ్వకపోతే, వారు మళ్లీ టీం ఇండియా టెస్ట్ జెర్సీని పొందడం కష్టమనిపిస్తుంది. శార్దుల్ ఠాకూర్: టీమిండియా ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ చివరిసారిగా 2023 సంవత్సరంలో టెస్టుల్లో ఆడే అవకాశం పొందాడు. అప్పటి నుంచి అతను నిరంతరం జట్టుకు దూరంగా ఉన్నాడు. కానీ, ఇప్పుడు అతనికి ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తిరిగి వచ్చే అవకాశం లభించింది. లీడ్స్ మైదానంలో జరిగిన తొలి మ్యాచ్‌లోనే శార్దూల్ ఠాకూర్‌కు ఆడే అవకాశం లభించింది. అక్కడ అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయడంలో విజయం సాధించాడు. ఆ తర్వాత ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో అతన్ని జట్టు నుంచి తొలగించారు. ఇప్పుడు సిరీస్ చివరి మ్యాచ్‌లో ఓవల్ మైదానంలో అతనికి అవకాశం లభించకపోతే, టెస్టలలో 33 ఏళ్ల ఆటగాడి కెరీర్ ముగిసిపోవచ్చు. శార్దూల్ ఇప్పటివరకు టీమిండియా తరపున 12 టెస్ట్ మ్యాచ్‌ల్లో 336 పరుగులు, 33 వికెట్లు పడగొట్టాడు. కరుణ్ నాయర్: భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన సిరీస్‌లో, కరుణ్ నాయర్ 8 సంవత్సరాల తర్వాత తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం లభించింది. అలాగే, కోచ్ గౌతమ్ గంభీర్ ఇప్పటివరకు జట్టు టెస్టుల్లో ఆడే అవకాశం ఇచ్చాడు. కానీ, లీడ్స్, ఎడ్జ్‌బాస్టన్ టెస్టుల్లో అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. లీడ్స్‌లో జరిగిన మొదటి ఇన్నింగ్స్‌లో అతను 0 పరుగులకే ఔటయ్యాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో కూడా ఆటగాడి బ్యాట్ పని చేయలేదు. ఇప్పుడు లార్డ్స్ పిచ్‌పై అతను ఎలా రాణిస్తాడో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. కరుణ్ నాయర్ టీం ఇండియా తరపున 8 టెస్టుల్లో 451 పరుగులు చేశాడు. 2. కరుణ్ నాయర్: భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన సిరీస్‌లో, కరుణ్ నాయర్ 8 సంవత్సరాల తర్వాత తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం లభించింది. అలాగే, కోచ్ గౌతమ్ గంభీర్ ఇప్పటివరకు జట్టు టెస్టుల్లో ఆడే అవకాశం ఇచ్చాడు. కానీ, లీడ్స్, ఎడ్జ్‌బాస్టన్ టెస్టుల్లో అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. లీడ్స్‌లో జరిగిన మొదటి ఇన్నింగ్స్‌లో అతను 0 పరుగులకే ఔటయ్యాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో కూడా ఆటగాడి బ్యాట్ పని చేయలేదు. ఇప్పుడు లార్డ్స్ పిచ్‌పై అతను ఎలా రాణిస్తాడో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. కరుణ్ నాయర్ టీం ఇండియా తరపున 8 టెస్టుల్లో 451 పరుగులు చేశాడు. రవీంద్ర జడేజా: టీమిండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా కూడా ఇంగ్లాండ్‌పై అనుకున్నంతగా రాణించలేకపోతున్నాడు. లీడ్స్, ఎడ్జ్‌బాస్టన్ రెండింటిలోనూ జడేజా ఒక్కో వికెట్ పడగొట్టాడు. లీడ్స్ మైదానంలో అతను బ్యాట్‌తో రాణించలేకపోయాడు. అయితే, అతను ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండు ఇన్నింగ్స్‌లలోనూ హాఫ్ సెంచరీలు చేశాడు. కానీ, ఓవల్‌లో అతను బాగా రాణించలేకపోతే, ఆ ఆటగాడికి మళ్లీ జట్టులో అవకాశం లభించడం కష్టమే అనిపిస్తుంది. అతను టీమిండియా తరపున 82 మ్యాచ్‌ల్లో 325 వికెట్లు పడగొట్టాడు. 3564 పరుగులు చేశాడు. ఈ కాలంలో 4 సెంచరీలు, 24 అర్ధ సెంచరీలు చేశాడు.

# టైటిల్ పోరుకు స్పెయిన్ స్టార్



స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాస్ వింబుల్డన్‌లో ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరుకున్నాడు. వింబుల్డన్‌లో వరుసగా 20వ మ్యాచ్‌లో గెలుపొందిన డిఫెండింగ్ చాంపియన్.. హ్యాట్రిక్ టైటిల్‌కు రంగం సిద్ధం చేసుకున్నాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా)పై కార్లోస్ అల్కరాస్ 6-4, 5-7, 6-3, 7-6(8-6)తో విజయం సాధించాడు. సుమారు మూడు గంటల పాటు సాగిన సెమీస్ సమరంలో నాల్గో సీడ్ అమెరికన్.. యంగ్ స్పెయిన్ బుల్‌ను నిలువరించటంలో తేలిపోయాడు. 2023, 2024లో వింబుల్డన్ చాంపియన్‌గా నిలిచిన కార్లోస్ అల్కరాస్.. ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరుకుని హ్యాట్రిక్ టైటిల్‌పై కన్నేశాడు. వరల్డ్ నం.1 జానిక్ సినర్ (ఇటలీ), టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ (సెర్బియా) తలపడుతున్న సెమీఫైనల్ విజేతతో కార్లోస్ అల్కరాస్ ఫైనల్లో పోటీపడనున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్‌లో అసమాన విజయంతో వింబుల్డన్‌కు వచ్చిన కార్లోస్ అల్కరాస్ పచ్చికపై ప్రతాపం చూపిస్తున్నాడు. వింబుల్డన్‌లో వరుసగా 20వ మ్యాచ్‌లో గెలుపొందిన అల్కరాస్.. ఐదో సీడ్, అమెరికా ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్‌ను చిత్తు చేశాడు. టేలర్ ఫ్రిట్జ్ నాలుగు సెట్లలోనే చేతులెత్తేసినా.. అల్కరాస్‌కు మంచి పోటీ ఇచ్చాడు. 19 ఏస్‌లు కొట్టిన టేలర్ ఫ్రిట్జ్ 44 విన్నర్లు సాధించాడు. అల్కరాస్ 13 ఏస్‌లు, 58 విన్నర్లతో మెరిశాడు. నాలుగు సెట్లలో అల్కరాస్ సర్వ్‌ను టేలర్ ఒక్కసారే బ్రేక్ చేయగా.. స్పెయిన్ బుల్ ఆ పనిమూడు సార్లు చేశాడు. నాల్గో సెట్ టైబ్రేకర్‌కు దారితీయగా.. 8-6తో పైచేయి సాధించిన అల్కరాస్ ఐదో సెట్ అవసరం లేకుండానే ఫైనల్‌కు చేరుకున్నాడు. పాయింట్ల పరంగా 122-112తో అల్కరాస్ ఆధిపత్యం చూపించాడు.

# స్ట్రీట్ క్రికెట్‌కు కూడా సరిపోడేమో, బెస్ట్ ఫ్రెండ్ అని ఛాన్స్ ఇస్తే..




లార్డ్స్ మైదానంలో భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ ప్లేయింగ్-11లో, ఒక ఆటగాడికి బాగా రాణించకపోయినా ఆడే అవకాశం లభించింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ఐపీఎల్‌లో తన కెప్టెన్సీలో ఆడిన ఓ ప్లేయర్‌కు ఛాన్సిచ్చాడు. భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో మూడో మ్యాచ్ లార్డ్స్ మైదానంలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో కూడా కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ తనకు ఇష్టమైన ఆటగాడికి జట్టులో స్థానం కల్పించాడు. ఈ ఆటగాడి ప్రదర్శన చూసిన తర్వాత, ఆ ఆటగాడికి టీం ఇండియాలో అవకాశం రావడం కష్టమని తెలుస్తోంది. కానీ, ఇలాంటి పేవలమైన ఫాం తర్వాత కూడా ఆ ప్లేయర్ టీం ఇండియా ప్లేయింగ్-11లో ఆడే అవకాశం పొందుతున్నాడు. కెప్టెన్ గిల్ అతనికి నిరంతరం తన జట్టులో అవకాశం ఇస్తున్నాడు. లార్డ్స్ మైదానంలో భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ ప్లేయింగ్-11లో, ఒక ఆటగాడికి బాగా రాణించకపోయినా ఆడే అవకాశం లభించింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ఐపీఎల్‌లో తన కెప్టెన్సీలో ఆడిన వాషింగ్టన్ సుందర్‌కు జట్టులో నిరంతర అవకాశాలు అందిస్తున్నాడు. కానీ, అతని ప్రదర్శనపై నిరంతరం ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో అతనికి బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అవకాశం లభించింది. కానీ, అతను రెండింటిలోనూ అద్భుతంగా రాణించలేకపోయాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో టీం ఇండియా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఆ తర్వాత, ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయింగ్-11లో స్థానం కల్పించాడు. కానీ, అతను బ్యాటింగ్, బంతితో బాగా రాణించలేకపోయాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 42 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో 12 నాటౌట్‌గా నిలిచాడు. ఈ సంవత్సరం ఐపీఎల్‌లో శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా ఉన్న గుజరాత్ టైటాన్స్‌లో అతను సభ్యుడిగా ఉన్నాడు. ఈ ఆటగాడు 6 మ్యాచ్‌ల్లో కేవలం రెండు వికెట్లు మాత్రమే తీసుకొని 133 పరుగులు మాత్రమే చేశాడు. వాషింగ్టన్ సుందర్ కెరీర్ గురించి చెప్పాలంటే, అతనికి మూడు ఫార్మాట్లలో ఆడే అవకాశం లభించింది. ఇప్పటివరకు, అతను టీం ఇండియా తరపున 10 టెస్టులు, 23 వన్డేలు, 54 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో 26 వికెట్లు, వన్డేలలో 24, టీ20లలో 48 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో టెస్టులలో 523 పరుగులు, వన్డేలలో 329, టీ20లలో 193 పరుగులు చేశాడు. అదే సమయంలో, అతనికి ఐపీఎల్‌లో 66 మ్యాచ్‌ల అనుభవం ఉంది. అతను ఐపీఎల్‌లో 511 పరుగులు, 39 వికెట్లు పడగొట్టాడు.

# మహిళల జట్టుఘన విజయం




ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత మహిళలజట్టు అదరగొట్టింది. ఇంగ్లండ్ గడ్డపై సిరీస్ కైవసం చేసుకొని హర్మన్‌ప్రీత్ సేన రికార్డు నెలకొల్పింది. ఐదు టి20ల సిరీస్‌లో భాగంగా బుధవారం రాత్రి ఇంగ్లండ్‌తో జరిగిన నాల్గో టి20లో భారతజట్టు ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3-1 తేడాతో టి20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేయగా.. అనంతరం భారతజట్టు 17ఓవర్లలో కేవలం 4వికెట్లు కోల్పోయి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. తొలుత అమన్‌జ్యోత్ కౌర్‌కి తోడు తెలుగమ్మాయి శ్రీచరణి కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. మరోవైపు దీప్తి శర్మ, అరుంధతిరెడ్డి, రాధా యాదవ్ కూడా చెలరేగి బౌలింగ్ చేయడంతో ఇంగ్లండ్ జట్టు స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. సోఫియా డంక్లీ(22), బెల్మాంట్(20), ఆలిస్ కాప్సే(18) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. భారత బౌలర్లలో రాధా యాదవ్, శ్రీచరణికి రెండేసి, అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. ఛేదనలో భాగంగా స్మృతి మంధాన(32), షఫాలీ వర్మ(31) కలిసి తొలి వికెట్‌కు 56పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత హర్మన్‌ప్రీత్, రోడ్రిగ్స్ కలిసి గెలుపు తీరాలకు చేర్చారు రోడ్రిగ్స్(24నాటౌట్), హర్మన్‌ప్రీత్ కౌర్(26) బ్యాటింగ్‌లో రాణించారు. అమంజోత్ కౌర్ రనౌట్ కాగా.. రీచా ఘోష్ మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించింది. ఇంగ్లండ్ బౌలర్లలో షార్లెట్ డీన్, సోఫీ ఎక్లెస్టోన్, ఇస్సీ వాంగ్ తలో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రాధా యాదవ్‌కు లభించగా.. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా 12న ఐదో, చివరి టి20 మ్యాచ్ జరగనుంది.

# డీమార్ట్‌లో తెగ షాపింగ్ చేస్తున్నారా...?




డీ మార్ట్‌లో డిస్కౌంట్లు ఎక్కువగా ఉన్నాయని తెగ షాపింగ్ చేస్తున్నారా.? అయితే కొంచెం ఆగండి. ఈ వార్త చదివేయండి. ఈ ఒక్క పని చేస్తే.. డిస్కౌంట్లు కంటే ఎక్కువగా డబ్బు ఆదా చేయవచ్చు. డీమార్ట్.. బట్టలు, పండ్లు, నిత్యావసర వస్తువులు.. ఇలా దొరకని వస్తువు అంటూ ఏది ఉండదు. డిస్కౌంట్లు, 1o1 ఆఫర్లు లాంటివి పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తుంది. ప్రతీ వారం నార్మల్‌గా ఇంటి షాపింగ్ చేయడం వరకు ఓకే.. ఆఫర్లు పెట్టారు కదా అని తెగ షాపింగ్ చేస్తుంటే.. ఓసారి ఇది చూడండి. డీమార్ట్‌లో ఆఫర్లు ఉన్నాయ్ కదా అని.. ఎగబడి కొనే బదులు.. డీమార్ట్ షేర్స్‌ను మీరు కొంటే.. డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. అదెలా అని అనుకుంటున్నారా.. ప్రస్తుతం డీమార్ట్(అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్) షేర్ రూ. 4070.20గా ఉంది. గత వారం రోజుల్లో అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితలు కారణంగా ఈ షేర్ ధర డ్రాప్ అవుతోంది. సుమారు రూ. 213.90 మేరకు తగ్గింది. మీరు ఈ షేర్‌లో ఇన్వెస్ట్ చేస్తే.. కేవలం ఆరు నెలలలోనే డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. ప్రస్తుతం షేర్ వాల్యూ డౌన్‌సైడ్ ఉన్నప్పటికీ.. కచ్చితంగా వచ్చే ఆరు నెలలలో ఇది మళ్లీ పెద్ద బుల్ రన్ ఇవ్వడం ఖాయం. అలాగే క్యూ్ఒన్ ఫలితాలు వచ్చాక.. షేర్ కచ్చితంగా దూసుకుపోతుందని అనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఈ షేర్ 52 వీక్ హై నుంచి ప్రస్తుతం డౌన్ ట్రెండ్‌లో ట్రేడ్ అవుతోంది. కానీ మరో ఆరు నెలల్లోనే సరికొత్త 52 వీక్ హై టచ్ అవ్వడం ఖాయం అని చెబుతున్నారు. డీమార్ట్ గత 52 వీక్ హై 5484.85గా ఉంది.

# 8 బీమా కంపెనీలకు ఐఆర్‌డీఏఐ ఝలక్

ఆరోగ్య బీమా పాలసీల సెటిల్‌మెంట్స్ లోపాలపై బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో ఎనిమిది బీమా కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ కంపెనీలన్నీ క్లెయిమ్స్ సెటిల్‌మెంట్‌కు సంబంధించి గత ఏడాది మే నెలలో తాము జారీ చేసిన 'హెల్త్ ఇన్సూరెన్స్ మాస్టర్ సర్క్యులర్' నిబంధనలు తుంగలో తొక్కాయని పేర్కొంది. ప్రైవేట్ రంగంలోని నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, స్టార్ హెల్త్ అండ్ అల్లైడ్ ఇన్సూరెన్స్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్, మణిపాల్‌సిగ్మా హెల్త్ ఇన్సూరెన్స్, టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ లొంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్‌తో పాటు ప్రభుత్వ రంగంలోని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీకి కూడా ఈ నోటీసులు అందాయి. వచ్చే వారం చర్చ: ఈ నోటీసులకు ఇప్పటి వరకు ఐసీఐసీఐ లొంబార్డ్, న్యూ ఇండియా అష్యూరెన్స్ మాత్రమే సమాధానం ఇచ్చాయి. మిగతా కంపెనీలు ఇంకా సమాధానం ఇవ్వాల్సి ఉంది. వచ్చే వారం జరిగే ఐఆర్‌డీఏఐ బోర్డు సమావేశంలో ఈ అంశం చర్చకు రానుంది. బీమా కంపెనీలు ఇచ్చిన సమాధానాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటారు. జరిమానాలు లేదా పాలసీదారులకు వడ్డీతో సహా క్లెయిమ్స్ రిఫండ్ చేయమని ఆదేశించే అవకాశం ఉందని భావిస్తున్నారు

# ఈ రైతులకు షాకివ్వనున్న కేంద్రం

## ఇక వీరికి పీఎం కిసాన్ స్కీమ్ రాదు




మీడియా నివేదికల ప్రకారం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 20న బీహార్‌లోని మోతీహరిని సందర్శించవచ్చు. అదే రోజున ఆయన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడతను విడుదల చేసే అవకాశం ఉంది.ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ( పిఎం కిసాన్ సమ్మాన్ నిధి) లబ్ధిదారులు 20వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది అతి త్వరలో రైతుల ఖాతాలకు బదిలీ అవుతుంది. కానీ ఈ విడత డబ్బును పొందడానికి, రైతులు కొన్ని ముఖ్యమైన పనులను సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద, అర్హత కలిగిన రైతులకు ప్రతి సంవత్సరం రూ.6,000 సహాయం అందుతుంది. ఈ మొత్తాన్ని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మూడు సమాన వాయిదాలలో నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు చేరుతుంది. ప్రభుత్వం సోషల్ మీడియాలో 'రైతుల భవిష్యత్తు సురక్షితంగా ఉంది. భారతదేశ వ్యవసాయం సంపన్నంగా ఉంది. ప్రధానమంత్రి కిసాన్ 20వ విడతను పొందడానికి ఈరోజే కొన్ని ముఖ్యమైన పనులను పూర్తి చేయండి' అని పేర్కొంది. ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి పిఎం కిసాన్ పోర్టల్ లేదా సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఎలక్ట్రానిక్ కెవైసి చేయించుకోవడం అవసరం. ఆధార్‌ను బ్యాంక్ ఖాతాకు లింక్ చేయండి: మీ ఆధార్ నంబర్‌ను మీ యాక్టివ్ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయాలి. అది లింక్ చేయకపోతే, డబ్బు బదిలీ కాదు. బ్యాంక్ ఖాతా వివరాలను తనిఖీ చేయండి: బ్యాంక్ ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌సి కోడ్ వంటి వివరాలను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయండి. తప్పుడు సమాచారం లావాదేవీ విఫలం కావడానికి కారణం కావచ్చు. భూమి రికార్డులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించండి: మీ భూమి రికార్డులలో ఏదైనా లోపం ఉంటే లేదా పత్రాలు అసంపూర్ణంగా ఉంటే, వెంటనే స్థానిక అధికారులను సంప్రదించి సరిదిద్దుకోండి, లేకుంటే అర్హత రద్దు కావచ్చు. లబ్ధిదారుని స్థితిని తనిఖీ చేయండి: ఝఝఝ.జూఎెఅయిఖఅ.గ్రశీజ.ఱఅ ని సందర్శించడం ద్వారా మీరు మీ అర్హత స్థితి, మునుపటి వాయిదాల గురించి సమాచారం, దరఖాస్తు స్థితిని తనిఖీ చేయవచ్చు. మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయండి: మీ మొబైల్ నంబర్ పాతదైతే మీకు ఒపిటి, ఇతర హెచ్చరికలు రావు. అందుకే మీ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయండి. మీడియా నివేదికల ప్రకారం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 20న బీహార్‌లోని మోతీహరిని సందర్శించవచ్చు.

# దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీకి

### - రూ.1,345 కోట్లతో ప్రత్యేక నిధి



దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల ఉత్పత్తికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం ముందుకు వచ్చే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు రూ. 1,345 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనుంది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామి ఈ విషయం ప్రకటించారు. రాష్ట్రాలతో చర్చించిన తర్వాత ఈ ప్రతిపాదనను కేంద్ర క్యాబినెట్ ఆమోదానికి పెడతామని ఆయన చెప్పారు. అయితే రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీకి రెండు కంపెనీలను మాత్రమే ఎంపిక చేయనున్నట్టు కుమార స్వామి తెలిపారు. రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తి, వాటిని శుద్ధి చేయడం, శుద్ధి చేసిన ఖనిజాల నుంచి తుది ఉత్పత్తులైన రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీ వరకు అన్ని దశల్లోనూ కంపెనీలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర మంత్రి చెప్పారు. ఇప్పటికే వినియోగించి పారేసిన రేర్ ఎర్త్ మాగ్నెట్లను కరిగించి ఆ భస్మంతో మాగ్నెట్లను తయారు చేసేలా కంపెనీలను ప్రోత్సహించడం తమ లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది. ఆటోమొబైల్, కంప్యూటర్ చిప్స్, విండ్ టర్బైన్స్‌లో రేర్ ఎర్త్ మాగ్నెట్లు కీలకం. ప్రస్తుతం ఈ మాగ్నెట్ల ఉత్పత్తిలో చైనాదే హవా. ప్రపంచ ఉత్పత్తిలో 90 శాతం చైనాలోనే కేంద్రీకృతమైంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి చైనా మన దేశానికి వీటి ఎగుమతులను నిలిపివేసింది. దీంతో దేశీయ ఆటోమొబైల్ కంపెనీలు ముఖ్యంగా విద్యుత్ వాహనాల కంపెనీలు వీటి సరఫరా కోసం అరిచి గగ్గోలు పెడుతున్నాయి. అయినా చైనా నుంచి ఉలుకూ పలుకు లేదు. ప్రత్యామ్నాయాలు చూద్దామన్నా పెద్దగా ఫలించడం లేదు. దీంతో సొంత కాళ్లపై నిలబడడం తప్ప వేరే మార్గం లేదని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. అందులో భాగంగానే దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల ఉత్పత్తికి ముందుకు వచ్చే కంపెనీలను ప్రోత్సహించాలని నిర్ణయించింది. సరుకుల రవాణ రంగంలో విద్యుత్ బ్యాటరీలతో పనిచేసే ట్రక్కులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద రూ.500 కోట్లతో ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఈ పథకం కింద ఒక్కో ఎలక్ట్రిక్ ట్రక్కు కొనుగోలుపై రూ.9.6 లక్షల వరకు ప్రత్యేక డిస్కౌంట్ లభిస్తుందని కుమార స్వామి ప్రకటించారు. అయితే ఈ డిస్కౌంట్‌ను ట్రక్కు కొనుగోలుదారునికి కాకుండా వాటిని తయారు చేసే కంపెనీలకు ఇస్తామన్నారు.

# వాల్‌నట్స్ తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్ని లాభాలో..!



రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతాయి. వాల్‌నట్‌లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వాల్‌నట్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది. వాల్‌నట్ చర్మాన్ని మెరిపిస్తుంది, ముడతలు తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపున 2 వాల్‌నట్లు నానబెట్టినవి తీసుకోవాలి. వాల్‌నట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి బోలెడు లాభాలు కలుగుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల ఎంతో ఆరోగ్యం అంటున్నారు. ఇందులో ఉండే విటమిన్ లు డయాబెటిస్, బరువు తగ్గించడం, ఎముకలను దృఢంగా ఉంచడంలో కీలక ప్రాత పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినటం వల్ల కలిగే మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. వాల్‌నట్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వాల్‌నట్స్‌లో ఒమెగా-3 ఫ్యాటి యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచి మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. వాల్‌నట్‌లలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరచడానికి, జ్ఞాపకశక్తిని పెంచడానికి సహాయపడతాయి. రోజు రెండు వాల్‌నట్స్ తినటం వల్ల దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వాల్‌నట్‌లు ఫైబర్, ప్రోటీన్‌లకు గొప్ప మూలం, ఇవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతాయి. వాల్‌నట్‌లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వాల్‌నట్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది. వాల్‌నట్ చర్మాన్ని మెరిపిస్తుంది, ముడతలు తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపున 2 వాల్‌నట్లు నానబెట్టినవి తీసుకోవాలి.

# ఆన్‌లైన్‌లో ఓటర్ ఐడీ కార్డును ఎలా డౌన్‌లోడ్ చేయాలి..?




ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు ఇ-ఇపిఐసి (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంకా డౌన్‌లోడ్ చేసుకోలేదా? ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం, డౌన్‌లోడ్ చేసుకోవడం ఒకటే ప్రక్రియ. దీని కోసం మీరు సైబర్ కేఫ్‌కి, మీ సేవా, ఆన్‌లైన్ సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఓటరు కార్డు లేకపోవడంతో చాలాసార్లు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మీకు ఓటర్ ఐడి లేకపోతే మీరు మీ ఓటు వేయలేరు. కానీ ఇప్పుడు మీరు చాలా సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు ఇ-ఇపిఐసి (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిజిటల్ ఓటర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే పూర్తి ప్రక్రియను తెలుసుకోండి. ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయడమే కాకుండా, మీరు డిజిలాకర్‌లో మీ ఓటర్ ఐడిని కూడా అప్‌లోడ్ చేయవచ్చు. ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవడానికి ముందుగా భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ జశీవతీజూశీతీఝశ్రీ.వఙఱ.స్రశీజ.ఱఅ, ష్ట్రజూం://శీశ్రీ.వఙఱ.స్రశీజ.ఱఅ/వ-వజూఱఙ కి వెళ్లండి . దీని కోసం ఖచ్చితంగా ఎన్‌విఎస్‌పి పోర్టల్‌లో ఖాతాను సృష్టించండి. ఇక్కడ అవసరమైన వివరాలను పూరించడం ద్వారా మీరు లాగిన్ చేయవచ్చు. ఇప్పుడు మీ ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డ్ నంబర్‌ను నమోదు చేయండి. ఇది కాకుండా ఫారమ్ రిఫరెన్స్ నంబర్‌ను నమోదు చేసి, రాష్ట్రాన్ని ఎంచుకోండి.

# భారత్‌లో ఇటాలియన్ స్కూటర్లు

## ఫీచర్స్ మామూలుగా లేవుగా..



ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. ఇటాలియన్ ద్విచక్ర వాహన సంస్థ విఎస్ఎఫ్ (వెలోసిఫెరో) ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో భారతదేశంలో తన కొత్త మాబ్‌స్టర్ స్కూటర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. విఎల్ఎఫ్ మాబ్‌స్టర్ భారతదేశంలో కంపెనీ రెండవ మోడల్ అవుతుంది. కంపెనీ గతంలో విఎల్ఎఫ్ టెన్నిస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఇది స్పోర్టీ స్కూటర్ అవుతుంది. ఇందులో ఇన్-బిల్ట్ డాష్‌క్యామ్ వంటి అనేక అధునాతన లక్షణాలు ఉంటాయి. భారతదేశంలో బ్రిక్స్టన్ మోటార్ సైకిళ్లను కూడా విక్రయించే మోటోహాస్ ద్వారా విఎల్ఎఫ్ భారతదేశానికి తీసుకువస్తోంది. విఎల్ఎఫ్ మోబ్‌స్టర్ పెట్రోల్‌తో నడిచే స్కూటర్, ప్రత్యేకంగా యువ కస్టమర్ల కోసం రూపొందించారు. దీనిని ప్రముఖ ఇటాలియన్ డిజైనర్ అలెశాండ్రో టార్టారిని రూపొందించారు. దీని లుక్ హై-పెర్ఫార్మెన్స్ స్ట్రీట్‌ఫైటర్ మోటార్‌సైకిళ్ల నుండి ప్రేరణ పొందింది. దీని డిజైన్ చాలా పదునైనది, ఆకర్షణీయమైనదిగా ఉండనుంది. దీని బాడీపై చాలా కట్‌లు, మడతలు ఉన్నాయి. ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్ బ్రేక్‌లు ఉంటాయి. ఇందులో అల్లాయ్ వీల్స్ ఉంటాయి. వీటిపై ప్రీమియం టైర్లు ఉంటాయి. అయితే కంపెనీ పెద్దగా సమాచారాన్ని పంచుకోలేదు. ఇందులో ఫ్రంట్ డాష్‌క్యామ్, లిక్విడ్ కూలింగ్, స్విచ్చబుల్ ఎబిఎస్ వంటి ఫీచర్లు ఉంటాయి. దీనితో, 5-అంగుళాల విఎల్ఎఫ్ డిస్‌ప్లే అందుబాటులో ఉంటుంది. ఇది లిక్విడ్-కూల్డ్‌గా ఉంటుందని, అంతర్జాతీయంగా ఈ స్కూటర్ 125 సిసి, 180 సిసి ఇంజిన్ ఎంపికలలో లభిస్తుంది. 125 సిసి ఇంజిన్ 11.8 బిహెచ్‌పి, 11.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఇస్తుంది. అయితే 180 సిసి ఇంజిన్ 17.7 బిహెచ్‌పి, 15.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 180 సిసి వెర్షన్ భారతదేశంలో లాంచ్ అవుతుందని నమ్ముతారు.

# బీపీ, డయాబెటిస్ ఉన్నవారు

## అరటిపండ్లు తింటే ఏమవుతుంది..?



రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? డయాబెటిస్ అనేది ఒక జీవక్రియ రుగ్మత, దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే బాధితులకు అది తీవ్రమైన హాని కలిగించవచ్చు. శరీరంలో ఇన్సులిన్ సరిగ్గా పనిచేయనప్పుడు డయాబెటిస్ వస్తుంది. ఇన్సులిన్ అనేది క్లోమంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్. శరీరంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రించడం దీని పని. మనం ఏం తిన్నా, తాగినా, మన శరీరం దానిని కార్బోహైడ్రేట్‌లుగా విచ్ఛిన్నం చేసి చక్కెరగా మారుస్తుంది. దీని తరువాత, ఇన్సులిన్ అనే హార్మోన్ శరీర కణాల నుండి చక్కెరను గ్రహించి శక్తిగా మారుస్తుంది. కానీ, డయాబెటిస్ వచ్చినప్పుడు, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది. లేదా ఇన్సులిన్ సరిగ్గా పనిచేయదు. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర పరిమాణం చాలా పెరుగుతుంది. అయితే, బీపీ, షుగర్ బాధితులు అరటి పండు తింటే ఏమౌతుందో తెలుసా..? రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం..మధుమేహం లేదా ప్రీ-డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు వీలైనంత వరకు అరటిపండ్లకు దూరంగా ఉండాలి. కానీ అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ సి, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కానీ వాటిని తినడానికి ఒక మార్గం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీకు డయాబెటిస్ ఉంటే రోజుకు ఒక అరటిపండు తినవచ్చు. అయితే, అరటిపండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది కాబట్టి, దానిని ప్రోటీన్ మూలంతో కలిపి తీసుకోవడం మంచిది. అరటిపండ్ల గ్లైసెమిక్ ఇండెక్స్ 51. ఇతర తక్కువ +× మూలాలు లేదా ప్రోటీన్ వనరులతో వాటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. ఇది కాకుండా, ఎక్కువగా పండిన అరటిపండ్లను తినకుండా ఉండండి.